ఉదయనిధికి మద్దతిద్దాం : ప్రజాసంఘాల ఐక్యవేదిక

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

సనాతన ధర్మంలోని లోపాలను ఎత్తిచూపుతూ కరోనా, మలేరియా వంటి వ్యాధులతో పోల్చి, వాటిని నిర్మూలించాలన్న తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి కుమారుడు, ఆ రాష్ట్ర మంత్రి ఉదయనిదికి అందరూ మద్దతుగా నిలబడాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. పట్టణంలో ఆ వేదిక నాయకులు గురువారం సమావేశం అయ్యారు. అధ్యక్షుడు గద్దల మునెయ్య మాట్లాడుతూ ఉదయనిది హిందువులను వ్యతిరేకిస్తూఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. సనాతన ధర్మంలోని లోపాలను ఎత్తిచూపుతూ, అవి ప్రజల మధ్య విభజన రేఖను గీస్తున్నాయంటూ, వాటిని కూకటివేళ్లతో సహా నిర్మూలించాలని పిలుపునిచ్చారే తప్ప హిందువులను అగౌరపరచలేదని స్పష్టం చేశారు. అయితే బిజెపి దీన్ని రాజకీయం చేసి ఓట్లు దండుకునేందుకు కుటిల ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఉదయంనిదికి అందరూ మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు.

ఇక ఉ(లా)ల్లి

ఏ కూర చేయాలన్నా టమోటా, ఉల్లి తప్పనిసరి. ఓ రకంగా ఆ రెండు లేకుండా వంటింట్లో ఏమీ చేయలేమన్నది వాస్తవం. అవి రెండూ కూరల్లోనూ, పచ్చళ్లలోనూ, రసం, సాంబారుల్లో పడితేనే రుచి. మొన్నటివరకూ పెద్ద ఉల్లి 20 రూపాయలు,చిన్న ఉల్లి 15 రూపాయలకు దొరికేది. ప్రస్తుతం ధర రెట్టింపయ్యింది. సెప్టెంబర్‌లో కిలో రూ.60కి చేరుకునే అవకాశాలు ఉన్నాయని, అక్టోబర్‌లో సెంచరీ దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని మార్కెట్ వర్గాలు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాయి.

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నిన్న మొన్నటివరకూ టమోటా మార్కెట్‌ను ఏలింది.. కిలో రూ.150 నుంచి 200 వరకూ ధర పలికింది.. అన్ని ఒడిదుడుకులు ఎదుర్కొని టమోటా సాగు చేసిన రైతులు మాత్రం లాభాలను చవిచూశారు. కేవలం నెల రెండు నెలలు మాత్రమే టమోటా రాజ్యమేలింది. ప్రస్తుతం కిలో టమోటా 10 రూపాయలకు పడిపోయింది.. తాజాగా ఇక ఉల్లి వంతు వచ్చింది. మహారాష్ట్రలో వర్షాల కారణంగా పంట దిగుబడి లేదని చెబుతూ వ్యాపారులు ఇప్పటినుంచే ఉల్లిని గోడౌన్లకు తరలించి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. రానున్న కాలంలో కిలో వంద పలుకుతుందన్న ప్రచారం పెద్దఎత్తున జరుగుతోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉల్లి రూ.35-40 ధర పలుకుతోంది.

తిరుపతి ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్‌కు తమిళనాడు, కర్నాటక, ఏపి నుంచి కర్నూలు, మహారాష్ట్ర, గుజరాత్ నుంచి ఉల్లి లారీలు వస్తాయి. రోజుకు 20-25 టన్నుల ఉల్లి తిరుపతి మార్కెట్‌కు వచ్చేది. ప్రస్తుతం లారీల సంఖ్య తగ్గింది. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో వరదల వల్ల ఉల్లి ఎపికి రావడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. ప్రభుత్వం నాఫెడ్ ద్వారా ఉల్లిని సేకరించి మార్కెట్లకు తరలిస్తున్నప్పటికీ ధరలు ఏమాత్రం తగ్గడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఉల్లి సాగు తగ్గడమే కారణమని నిపుణులు చెబుతున్నారు. కర్నాటకలోనూ కొత్త పంట చేతికి రాలేదు.

ఎగుమతి సుంకం 40 శాతంగా నిర్ణయం

కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 19వ తేదీన కీలక నిర్ణయం తీసుకుంది. ఉల్లిపాయలపై ఎగుమతి సుంకాన్ని 40 శాతంగా నిర్ణయించారు. ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు ఎగుమతి పన్ను అమలులో ఉండనుంది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది కేంద్రం. ఇటీవల టమాటా ధరల పెంపును గమనించిన ప్రభుత్వం ఉల్లిపాయల విషయంలో జాగ్రత్త పడింది. ఎగుమతి సుంకం పెంపుతో దేశంలో ఉల్లి సరఫరా పెరిగితే, ధరలు అదుపులో ఉంటాయని ఆర్థిక శాఖ భావిస్తోంది. కేంద్రం నిర్ణయంతో సామాన్యులకు ఉల్లి ధరల నుంచి ఊరట కలగనుంది.

ఉల్లిపాయల రేటు ఎందుకు పెరుగుతుంది?

ఉల్లి ధరలు కూడా టమాటా బాట పట్టేలా ఉన్నాయా? అంటే, అది నిజమే అని క్రిసిల్ చేసిన రీసెర్చ్ చెబుతోంది. 'క్రిసిల్ మార్కెట్ ఇంటలిజెన్స్ అండ్ అనలిటిక్స్' రిపోర్ట్ ప్రకారం, ఈ నెల (ఆగస్టు, 2023) చివరి నాటికి, రిటైల్ మార్కెట్‌లో ఆనియన్ రేటు క్రమక్రమంగా పెరిగే అవకాశం ఉంది. వచ్చే నెల (సెప్టెంబర్) ఉల్లి ధర కొండెక్కి కూర్చోవచ్చు. ఉల్లి సరఫరాలో కొరత దీనికి కారణం. దీనివల్ల, వచ్చే నెలలో కిలో ఉల్లిపాయలు 60 రూపాయల నుంచి 70 రూపాయలు వరకు పెరిగే అవకాశం ఉంది. సాధారణంగా, రబీ ఉల్లిపాయల స్టాక్ సెప్టెంబర్ చివరి వరకు మార్కెట్‌లో అందుబాటులో ఉంటుంది. అయితే, ఈసారి రబీ ఉల్లిపాయల షెల్ఫ్ లైఫ్ 1-2 నెలలు తగ్గింది. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల్లో వాటిని అమ్మడం వల్ల ఓపెన్ మార్కెట్‌లో రబీ స్టాక్ బాగా తగ్గింది, ఆగస్టు చివరి నాటికి గోడౌన్లు ఖాళీ అయ్యే పరిస్థితి వస్తుంది. అందువల్లే, ఆగస్టు నాటికి క్రమంగా రేట్లు పెరిగి, సెప్టెంబర్‌లో పీక్ స్టేజ్‌కు చేరతాయని 'క్రిసిల్ మార్కెట్ ఇంటలిజెన్స్ అండ్ అనలిటిక్స్' వెల్లడించింది.

అక్టోబర్-నవంబర్‌లో తగ్గే అవకాశం

అక్టోబరు నుంచి ఖరీఫ్ పంట ఓపెన్ మార్కెట్‌లోకి వస్తుంది. అప్పుడు ఆనియన్ రేటు మళ్లీ కొండ దిగి రావడం స్టార్ట్ చేస్తుందని 'క్రిసిల్ మార్కెట్ ఇంటలిజెన్స్ అండ్ అనలిటిక్స్' రిపోర్ట్ చెబుతోంది. పండుగ సీజన్‌లో (అక్టోబర్-డిసెంబర్) ధరలలో హెచ్చుతగ్గులు స్థిరంగా ఉంటాయని నివేదికలో వెల్లడించింది. ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ ఆనియన్ దిగుబడి తగ్గినా.. ఈ ఏడాది ఉల్లి సరఫరా మరీ తీసికట్టుగా ఉండకపోవచ్చని క్రిసిల్ అంచనా వేసింది. ఆగస్టు, సెప్టెంబరులో కురిసే వర్షాలను బట్టి ఉల్లి దిగుబడి ఆధారపడి ఉంటుందని హోల్‌సేల్ వ్యాపారులు అంటున్నారు.

'లక్షిత'ను చంపింది దొరికేవరకూ...
'ఆపరేషన్ చిరుత' కొనసాగింపు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

పట్టుబడిన ఐదో చిరుత

'బాలిక లక్షిత రక్తాన్ని చిరుత రుచి చూసింది.. ఇప్పటివరకూ టిటిడి కొనసాగించిన 'ఆపరేషన్ చిరుత'లో ఐదు చిరుతలు పట్టుబడ్డాయి. అయితే వీటి డిఎన్ఎలను సరిచూడగా లక్షితను చంపిన చిరుతలు కావని తేలింది. ఐదు చిరుతల్లో ఒకదాన్ని దట్టమైన అడవుల్లో వదిలేశారు. మిగిలిన నాలిగింటిని ఎస్వీ జూపార్కుకు తరలించారు. లక్షితను చంపిన చిరుత పట్టుబడితే, ఎస్వీ జూపార్కుకు కొనసాగించి, దానికి కౌన్సిలింగ్ ఇచ్చి, మార్పు లేకపోతే, కేంద్రం అనుమతి తీసుకుని చంపడమో చేయాల్సి ఉంది. అప్పటివరకూ 'ఆపరేషన్ చిరుత' కొనసాగుతుందని టిటిడి అటవీ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

నెల రోజుల క్రితం తిరుమల నడకదారిలో అనూహ్యంగా చిరుత పులి దాడిలో లక్షిత అనే చిన్నారి దుర్మరణం పాలైన దుర్ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి పలురకాల చర్యలతో కాలినడకన తిరుమల వెళ్లే భక్తులను కాపాడేందుకు తిరుమల తిరుపతి దేవస్థానాల (టీ టీ డీ) అధికారులు తీసుకుంటున్నారు. ఆ క్రమంలోనే నిన్నటి నుంచి నడచివేళ్ళే వారికి ఆత్మ స్థైర్యం కలిగించడానికి కర్రలను అందించే కార్యక్రమాన్ని టిటిడి ప్రారంభించింది.

మరో వైపు నడకదారి పరిసర ప్రాంతాల్లో కెమెరాల నిఘా ఉంచిన అటవీ అధికారులు ఈరోజు వరకు ఐదు చిరుత పులులను బోన్ల ద్వారా బంధించారు. బంధించిన చిరుతలను ఎస్ వి జూ పార్క్ కు తరలించి వాటి డి ఎన్ ఏ లను పరిశోధన శాలలకు పంపిస్తున్నారు. అందులో ఏ చిరుత డి ఎన్ ఏ పరీక్ష ద్వారా చనిపోయిన లక్షితను చంపిందో తెలుసుకోడానికి కషి చేస్తున్నారు. అది తెలితే మిగిలిన చిరుతలను దూరంగా ఉన్న చిట్టడవి ప్రాంతాల్లో వదిలిపెడతారు. లక్షితపై దాడి చేసిన చిరుతను కొన్ని నెలలు జూ లోనే విడిగా ఉంచి తగినంత మార్పు వచ్చిన తరువాత అడవిలో వదలడమో, మార్పు రాకపోతే మనిషి రక్తం రుచి మరిగిన ఆ చిరుతను కేంద్ర అధికారుల అనుమతితో చంపడమో చేయాల్సి వుంటుందని అటవీ అధికారులు చెబుతున్నారు.

పరిశోధనా ఫలితాలు తేలే దాకా నడకదారి పరిసరాల్లోని కెమెరాలలో కనిపించే చిరుతలను బోన్ ల ద్వారా బంధించి జూ పార్క్ కు తరలించే పని కొంసాగుతుందని తెలుస్తోంది. అధికారిక సమాచారం ప్రకారం శేషాచల అటవీ ప్రాంతంలో 25కు పైగా చిరుత పులులు ఉన్నట్టు తెలుస్తోంది. ఆలిపిరి నడకదారిలో నామాల గాలిగోపురం నుంచి నరసింహాస్వామి గుడి వరకు ఇరువైపులా చిట్టడవులు ఉన్నాయి. ఆ ప్రాంతాల్లోనే కెమెరాలకు చిక్కిన ఐదు చిరుతలను పట్టుకున్నారు. ఇంకా రెండు చిరుతలు కెమెరాలకు చిక్కాయి. ఏదిఏమైనా లక్షితను చంపిన చిరుత దొరికే వరకూ ఆపరేషన్ చిరుత కొనసాగుతూనే ఉంటుంది.

భూములు జీవాన్ని కోల్పోతున్నాయి : ఎడిఎ

ప్రజాశక్తి - యర్రావారిపాలెం



పొలాలకు అవసరానికి మించి రసాయనాలు వాడకంతో భూమిలో పంటలకు మేలుచేసే జీవరాశి అంతరించి, భూములు నిర్జీవమౌతున్నాయని తిరుపతి జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఎడిఎ భాస్కరయ్య తెలిపారు. 'ఆత్మ' సహకారంతో ఎర్రావారిపాళెం మండలం, కమలయ్యగారి పల్లెలో టమోటా సాగు పై ఆయన రైతులకు శిక్షణ ఇచ్చారు. అధికంగా రసాయన ఎరువులు, కలుపు, పురుగు మందులు వాడకం వలన భూమి ఆరోగ్యం క్షీణిస్తున్నదని ఆయన తెలిపారు. దీంతో పంటలకు పోషకాలను తీసుకొనే శక్తి తగ్గి, సాగు ఖర్చులు అధికమై రైతులు నష్టాల పాలవుతున్నారని తెలిపారు. భూములకు కాంప్లెక్స్ ఎరువులు అధికంగా వాడకంతో భాస్వరం వంటి పోషకం భూమిలో పేరుకుపోయి, దిగుబడిపై ప్రభావం చూపే జింకు మొక్కలకు అందడం లేదని చెప్పారు. భూములకు అధికంగా పశువుల ఎరువు, పచ్చిరొట్ట, జీవన ఎరువులు వాడాలని ఆయన రైతులకు సూచించారు. దీనివలన భూమిలో జీవరాశి పెరిగి, గుల్లబారి, పోషకాలు మొక్కలకు బాగా అందుతాయని వివరించారు. సేంద్రియ ఎరువులు అధికంగా వాడకం వలన, రసాయన ఎరువుల పై ఖర్చు తగ్గించవచ్చునని చెప్పారు. దీంతో భూముల ఆరోగ్యం మెరుగుపడి, రైతుకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు.

వ్యవసాయ అధికారి వేణుగోపాలరావు, టమోటో పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు, జీవన ఎరువులు, జీవన చీడ నివారణ మందుల గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి ఖాదర్ భాషా, ఆర్బీకేల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న ఎరువులను (యూరియా, డిఎ పి, కాంప్లెక్స్) వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులతోపాటు గ్రామ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, రైతు సంఘం నాయకులు రాజా రెడ్డీ పాల్గొన్నారు.

అనాధ బాలికను ఐసిడిఎస్‌కు అప్పగించిన వైద్యులు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి మెటర్నటి హాస్పిటల్ వద్ద ఉన్న గుర్తు తెలియని బాలికను ఆ ఆసుపత్రి వైద్యులు ఐసిడిఎస్ సిడిపిఒ సుధారాణికి అప్పగించారు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. తిరుపతి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ పార్థసారధి వివరాల మేరకు... గురువారం ఉదయం తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న గార్డెన్ వద్ద 45 రోజుల వయసు గల ఓ పాప ఏడుస్తూ ఉండడాన్ని అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది గమనించారు. వెంటనే ఆ పాపను ఆసుపత్రి అధికారులకు అప్పచెప్పారు. దీనిపై స్పందించిన ఆసుపత్రి అధికారులు పాపను ఐసీడీఎస్ సిబ్బందికి అప్పగించారు. పాప ఎవరు, అక్కడ ఎందుకు వదిలారు, తదితర వివరాలను పోలీసుల సహాయంతో ఆసుపత్రి అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఏది ఏమైనా ముక్కుపచ్చలారని పసిపాపను దయనీయ పరిస్థితుల్లో అక్కడ వదిలి వెళ్ళడం బాధాకరమని ఆస్పత్రి అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆసుపత్రి పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాల ద్వారా పూర్తి విచారణ చేపడతామన్నారు.

ఐసిడిఎస్ సిడిపిఒ సుధారాణికి అందిస్తున్న ఆస్పత్రి వైద్యులు

డంపింగ్ 'కొండలు'

ప్రజాశక్తి - గూడూరు టౌన్

'చెత్త చెత్తకాదు అది.. సద్వినియోగం చేస్తే సంపదగా మారుతుంది' అని మునిసిపాలిటీ తమ వాహనాల ద్వారా ప్రచారం చేస్తూ ఉంటుంది. కానీ చెత్తను సంపదగా మార్చే ప్రక్రియ చేపట్టక పోగా.. మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తనంతా ప్రతిరోజూ టన్నులకొద్దీ డంపింగ్ యార్డ్ లకు చేరుస్తుండటంతో కొండలు గుట్టల్లా పేరుకుపోతుంది. దీంతో డంపింగ్ యార్డులు వ్యర్థాలతో నిండిపోయి కంపు కొడుతున్నాయి.

వేసవికాలం వస్తే డంపింగ్ యార్డుల్లో వున్న వ్యర్థాలు మండిపోయి మంటలు, పొగలు వ్యాప్తి చెంది.. పరిసర ప్రాంత వాసులు ఆ దుర్వాసనతో వ్యాధుల బారిన పడుతున్నారు. ఇక వర్షాకాలంలో డంపింగ్ యార్డుల్లో కి మునిసిపాలిటీ చెత్త వాహనాలే వెళ్లలేని పరిస్థితి. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వదిలేసి వెళుతుంటారు. దీంతో డంపింగ్ యార్డ్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం అధికారుల దష్టికి తీసుకెళ్లినప్పుడు తాత్కాలికంగా చర్యలు తీసుకోవడం తప్ప.. చెత్త నిర్మూలనకు శాశ్వత చర్యలు చేపట్టడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

గూడూరు మున్సిపాలిటీలో చల్లకాలవ రోడ్డులోని 1.5 ఎకరాల విస్తీర్ణంలో డంపింగ్ యార్డు ఉంది. ఇక్కడ లక్షల టన్నుల్లో వ్యర్థాలు గుట్టలు గుట్టలుగా పేరుకుపోయాయి. ఈ వ్యర్థాల తొలగింపునకు గతంలో కొంతమేర చర్యలు చేపట్టినప్పటికీ అవి ఆదిలోనే ఆగిపోయాయి. ఈ వ్యర్థాలన్నిటిని చదును చేసి వాటిపై ల్యాండ్ స్కేప్ చేసి ఉద్యానవనం నిర్మించాలని గతంలో అర్బన్ గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ అధికారులు పరిశీలించారు. ఆ మేరకు కొంత యార్డులోని వ్యర్థాలను బయటకి తరలించకుండా వాటిని చదును చేసే పనులు చేపట్టారు. అయితే ఎందుకో ఆ పనులు ముందుకు సాగక మూలనపడ్డాయి.

రాష్ట్రవ్యాప్తంగా అమత్ పథకం కింద ఎంపికైన మున్సిపాలిటీలోని డంపింగ్ యార్డుల్లోని వ్యర్థాలను తొలగించేందుకు ప్రభుత్వం స్వ చ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా ఆయా డంపింగ్ యార్డులలో సర్వే చేపట్టింది. ఏళ్ల తరబడి పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించేందుకు 15వ ఆర్థిక సంఘం నిధులతో కొన్ని మున్సిపాలిటీలలో టెండర్లను పిలిచింది. ఈ వ్యర్థాల తొలగింపునకు స్థానిక సంస్థల నిధుల నుంచి 40 శాతం, రాష్ట్ర నిధులు 22 శాతం, కేంద్ర ప్రభుత్వం నిధులు 38 శాతం వెచ్చించి ఈ నిల్వల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని తలచింది. అమత్ కింద ఎంపికైన మున్సిపాలిటీలలో ఈ వ్యర్థాల తొలగింపు పనులు జరుగుతున్నాయి. ఎంపిక కాని మున్సిపాలిటీలలో డంపింగ్ యార్డుల దుస్థితి కొండలు.. గుట్టల్లా గా దర్శనమిస్తున్నాయి.

సిబ్బంది కొరత ఉంది : వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, గూడూరు

గూడూరు మున్సిపాలిటీ కార్యాలయంలో సిబ్బంది కొరత కారణంగా కొంత పనులు వేగవంతంగా చేయలేక పోతున్నాం. సిబ్బంది కొరతపై ఉన్నతాధికారుల దష్టికి తీసుకెళ్లాం. త్వరలో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తాం.

నేడు తిరుపతిలో సిపిఐ ర్యాలీ, బహిరంగ సభ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కేంద్ర,రాష్ట్ర ప్రజా వ్యతిరేక పాలన పై ప్రజా చైతన్యం కోసం, ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా సీపీఐ నిర్వహిస్తున్న బస్సుయాత్ర శుక్రవారం తిరుపతికి రానుంది. ముగింపు బహిరంగసభ, ర్యాలీ తిరుపతిలో జరగనుంది. మధ్యాహ్నం 2 గంటలకు బాలాజీ కాలనీ నుంచి భారీ ప్రదర్శన ప్రారంభం కానుంది. సాయంత్రం మూడు గంటలకు నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో భారీ బహిరంగసభ జరగనుంది. ఈ కార్యక్రమానికి తిరుపతి నగరంలో భారీ ఏర్పాట్లు చేశారు. ముగింపు సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, కార్యదర్శులు నారాయణ, సీపీఐ పార్లమెంట్ సభ్యులు వినయ్ విశ్వం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ తదితరులు హాజరుకానున్నారు. కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, నగర కార్యదర్శి విశ్వనాథ్ గురువారం పరిశీలించారు.

ప్రతిపక్షాలను ఎదుర్కొనే శక్తి మోడీకి లేదు

తిరుపతి(మంగళం): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండగడుతున్న ప్రతిపక్షాలను ఎదుర్కొనే శక్తి మోడీకి లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో రాహుల్ గాంధీ సంధిస్తున్న ప్రశ్నలకు మోడీ జవాబు చెప్పలేక దేశ ప్రజల దష్టిని మరల్చడానికి కొత్తగా ఇండియా పేరు స్థానంలో భారత్ అని తీసుకొస్తున్నారని అన్నారు. తాజాగా దేశంలోని 26 రాజకీయ పార్టీలు ఏకమై ఇండియా కూటమిగా ఏర్పడి ' మోడీ హటావో... భారత్ బచావో ' అన్న నినాదంతో నినదిస్తూ దేశ ప్రజలను చైతన్యవంతులు చేస్తుండగా, దీనిని గమనించిన మోడీ జమిలి ఎన్నికలకు తెరతీస్తూ జిత్తుల ఎత్తులు వేస్తున్నారని అన్నారు. తమటం వెంకటనరసింహులు, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లీలా శ్రీనివాస్, రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు నన్నే ఖాన్, రాష్ట్ర ఎస్సీ సెల్ కో- ఛైర్మన్ చిట్టిబాబు పాల్గొన్నారు.

మెగా డిఎస్‌సి గ్రూప్2 విడుదల చేయాలని వినతి



తిరుపతి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం డి.ఎస్.సి ద్వారా 35వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, 5600 పోస్టులకు గ్రూప్ 2 నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని, టి.టి.డి లో ఖాళీ గా ఉన్న 9200 ఉద్యోగాలు లను భర్తీ చేయాలని, బ్యాక్ లాగ్ పోస్టు లను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, జిల్లా అధ్యక్షులు ఎం.నరేంద్ర, జిల్లా కార్యదర్శి కె.సుమన్ ఆధ్వర్యంలో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. పోస్టులను భర్తీ చేయకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.

గోసంరక్షణ బాధ్యత భారతీయులందరిది : టిటిడి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

గోవు హిందువులకు తల్లి లాంటిదని, భగవంతునితో సమానంగా పూజలు చేస్తారని, అలాంటి గోవును సంరక్షించుకోవాల్సిన బాధ్యత భారతీయులందరిపైనా ఉందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. గోకులాష్టమి సందర్భంగా గురువారం టీటీడీ ఎస్వీ గోసంరక్షణశాలలో గోకులాష్టమి-గోపూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా, అలిపిరి వద్దగల సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీ వేణుగోపాల స్వామివారికి విశేషంగా అభిషేకం చేశారు. ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ గోశాలలో సాహివాల్ గోసంతతి అభివద్ధి కోసం చేపడుతున్న చర్యలను గుర్తించి రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం రూ.40 కోట్ల గ్రాంట్ అందించిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ గో సంరక్షణ కమిటీ సభ్యులు శ్రీ రామ్ సునీల్ రెడ్డి, సివిఎస్ఓ నరసింహ కిషోర్, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ రెడ్డి, డిప్యూటీ ఈవో శాంతి పాల్గొన్నారు.

చంద్రగిరిలో... శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ శాలలో గురువారం జరిగిన గోకులాష్టమి వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా గోశాలలోని గోవులకు జరిపిన పూజా కార్యక్రమంలో పాల్గొని గోమాతకు ప్రసాదం అందించారు. గోశాలలోని వేణుగోపాల స్వామి వారిని దర్శించుకున్నారు. డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డితో పాటు ఇతర టీటీడీ అధికారులు ఘన స్వాగతం పలికారు.

శ్రీకాళహస్తిలో.. శ్రీకష్ణ చారిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు మల్లెంబాకం ముని కష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పేదలకు అన్నదానం చేశారు. భగవద్గీత లోని సారాంశాన్ని అవగాహన చేసుకుని ప్రతి ఒక్కరూ పొరుగు వారికి సాయం చేయడం అలవర్చుకోవాలన్నారు.

ఘనంగా కష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

శ్రీకష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఇస్కాన్ మందిరములో కష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వేకువ జామునే స్వామి వారిని మేల్కొల్పి అభిషేక అనంతరం మంగళహారతులు అర్పించారు. ప్రత్యేక పూజలు అనంతరం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 11:45 గంటల వరకు స్వామివారి ప్రత్యేక దర్శనానికి భక్తులు అనుమతించారు. ఈ సందర్భంగా ఇస్కాన్ మందిరం ఎదురుగా ఉన్న టీటీడీ మైదానంలో శ్రీ కష్ణాష్టమి ప్రత్యేకతను గురించి ఆ సంస్థ అధ్యక్షులు రేవతి రమణ దాస్ పలువురు ప్రముఖులు ఉపన్యాసించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దర్శించుకున్నారు.

నల్ల గంగమ్మకు వెండి కవచం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

పట్టణంలోని బహదూర్ పేట నల్ల గంగమ్మకు ఏర్పేడుకు చెందిన టీడీపీ నాయకుడు నైనారు పొన్నారావు దంపతులు రూ.2.50 లక్షలు విలువ జేసే వెండి కవచాన్ని విరాళంగా అందజేశారు. ఆలయ చైర్మన్ కంట రమేష్ కు అందించి ఉత్సవాల సమయంలో అమ్మవారికి తొడగాలని సూచించారు. డాక్టర్ నైనారు పథ్వి, దిలీప్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీనియర్ సిటిజన్లకు ఉచిత వైద్యశిబిరం

తిరుపతి టౌన్: స్థానిక రెడ్డి రెడ్డి కాలనీ శ్రీ సాయి సుధా మల్టీ స్పెషాలిటీ నందు ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సీనియర్ సిటిజన్స్ కి ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుధారాణి తెలియజేశారు. ఈ అవకాశాన్ని పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కరాటేలో చైతన్య విద్యార్థి ప్రతిభ

శ్రీకాళహస్తి : పట్టణంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో(బ్రాంచ్ -1) 7వ తరగతి చదువుతున్న జస్వంత్ కరాటేలో ప్రతిభ చాటాడు. చెన్నయ్ లోని తంబ్రామ్‌లో జరిగిన ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో జస్వంత్ రెండో బహుమతిని సాధించారు. జస్వంత్ ను గురువారం ఏజీఎం సురేష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ సుధాకర్ ప్రత్యేకంగా అభినందించారు.

ఆరుగురు రైల్వే సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మంగళవారం రాత్రి కడప రైల్వే స్టేషన్ లో పరిధిలో గూడ్స్ పట్టాలు తప్పిన ఘటనలో ఆరుగురిని సస్పెండ్ చేస్తూ గుంతకల్లు రైల్వే సీనియర్ డీఓఎం శ్రావణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 9న నంద్యాల డెమో రైలు పట్టాలు తప్పింది. నెల లోపలే రెండు సంఘటనలు జరగడంతో విధుల్లో నిర్లక్ష్యం కారణంగా ఆరుగురిని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో కడప స్టేషన్ మేనేజర్ డి. నరసింహా రెడ్డి, డిప్యూటీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్ రెడ్డి, స్టేషన్ సూపరింటెండెంట్ లాల్ బాబు సింగ్, సీనియర్ జీటీఎం ఖాసిం, పాయింట్స్ ఉమెన్ శాంతి, పాయింట్స్ మెన్ ప్రతాప్ ల ను సస్పెండ్ చేశారు. అనుమతి లేకుండా ఎవరూ కడప నుంచి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు.

కఠిన చర్యలు తీసుకోవాలి : విహెచ్‌పి

తిరుపతి సిటి : సనాతర ధర్మంపై దుర్భాషలాడిన తమిళనాడు క్రీడా మంత్రి ఉదయనిధి పై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ మిలింద్ పరాండే అన్నారు. ఎపిలో మతమార్పిడుల నిషేధం విధించాలన్నారు. ఖర్గే, చిదంబరం కొడుకులు స్టాలిన్ వ్యాఖ్యలు సమర్థించడం బాధాకరమన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

క్యాంపస్ : సెప్టెంబరు 10వ తేదీన ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం వారు ఆత్మహత్య నివారణ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వ్యాసరచన, వకత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో వివిధ శాఖల నుండి సుమారు 100కు పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చివరగా ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన డాక్టర్ బేబీ ప్రసన్న, డాక్టర్ మాధవి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎన్.రజనీ, సైకాలజీ విభాగం అధినేత డాక్టర్ గాయత్రీ పాల్గొన్నారు.

ఎన్‌బికెఆర్‌లో ప్రాంగణ ఎంపికలు

కోట : మండలంలోని స్థానిక ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ బహుళ జాతి కంపెనీ ఫ్లోసర్వ్ (ఫ్లోటెర్వో) నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో నలుగురు మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు 6.5 లక్షల వార్షిక వేతనంతో ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి విజయకుమార్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిక అయిన విద్యార్థులు సుభాష్, ప్రసాద్, ప్రశాంత్, చేతన్ సాయి లను అభినందించారు.

జీవిత బీమా వారోత్సవాలు ముగింపు

పుత్తూరు టౌన్: 67వజీవిత బీమా వారోత్సవాలు ఎల్ఐసి కార్యాలయంలో ముగిసాయి. సెప్టెంబర్ 1వ తేదీన ప్రారంభమైన వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ఏజెంట్లకు, ఉద్యోగులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ముగింపు రోజు విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. వ్యాసరచన పోటీల్లో దీపిక, తేజశ్వి, గురుప్రియ సాధించారు. బ్రాంచి మేనేజర్ పి.భాను మాట్లాడుతూ ఎల్ఐసి దేశాభివృద్ధికి చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ ఎస్‌వి అజయ్‌బాబు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

స్థానిక కోర్టు ఆవరణలో ఈనెల 9వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలంటూ శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాజీమార్గమే రాజ మార్గంగా సాగే లోక్ అదాలత్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కక్షిదారులు పాల్గొనేలా ఆయా శాఖల అధికారులు చొరవ చూపాలని ఈ సందర్భంగా న్యాయమూర్తి సూచించారు.

మాదకద్రవ్యాల అమ్మకంపై ఉక్కుపాదం

ఎస్‌సిబి అధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

గంజాయి, నాటు సారా, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశించారు. గంజాయి, ఇతర ఎన్‌డిపిఎస్, నాటుసారా, అక్రమమద్యం, అక్రమ ఇసుక తదితర అంశాలపై గురువారం చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో గల కాన్ఫరెన్స్ హాల్‌లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రొసిజర్ పాటిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా కషి చేయాలన్నారు. అలాగే నిఘా వ్యవస్థను బలోపేతం చేసి గంజాయి, నాటుసారా తయారీ, అక్రమమద్యం రవాణాను అరికట్టాలన్నారు. సెబ్ పోలీస్‌స్టేషన్లలో పెండింగు కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రొసిజర్ ప్రకారం అన్ని జాగ్రత్తలు పాటిస్తూ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులను అరెస్ట్ చేయాలన్నారు. కోర్టులో ఛార్జ్ షీట్లు దాఖలు చేసి ముద్దాయిలకు శిక్ష పడేలా చేయాలని, డ్రగ్‌పెడ్లర్స్‌కు లింకై ఉన్న నిందితులను, మాదకద్రవ్యాలని సేవించే వారిని గుర్తించి తగుచర్యలు తీసుకోవాలని, పాత ముద్దాయిలను బైండోవర్ చేయాలని అన్నారు. జిల్లాలో గంజాయి తదితర డ్రగ్స్ వంటి వ్యవస్థీకత నేరవ్యవస్థల మూలాలను పట్టాలనీ, గంజాయి రవాణా చేసినా, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఎస్పీ, అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మీ ప్రశంసాపత్రాలను అందజేసి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అడిషనల్ ఎస్ఈబీ ఇంచార్జ్ ఆఫీసర్ నాగమద్దయ్య, ఎస్ఈబీ ఇన్స్పెక్టర్‌లు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

3వ విడత రీసర్వే కార్యక్రమం వేగవంతం

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్

రీసర్వేపై అధికారులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరు: జిల్లా వ్యాప్తంగా ఈ నెలాఖరు లోపు 105 గ్రామాలలో రీసర్వే నిర్వహించి సర్వేరాళ్ల నాటే ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరిగిందని ఈకార్యక్రమాన్ని వేగవంతం చేస్తామని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. గురువారం ఉదయం సిసిఎల్ఎ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్అడ్మినిస్ట్రేషన్ అండ్ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ జి.సాయి ప్రసాద్, కమీషనర్ సర్వే అండ్ సెటిల్మెంట్ సిద్ధార్థ జైన్, కార్యదర్శి బాబు అహ్మద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఈనెలాఖరు లోపు రీసర్వే నిర్వహించి 51,413 సర్వేరాళ్లు నాటే కార్యక్రమం పూర్తిచేసి భూహక్కు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మూడో విడత రీసర్వే కార్యక్రమం 106 గ్రామాలలో జరుగుతోందని, ఇప్పటివరకు 370 ఓఆర్ఐ షీట్లు రావడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో 130 గ్రామాలలో రీసర్వే పూర్తిచేయడం జరిగిందని, ఇందులో 105 గ్రామాలకు సంబంధించి 1,19,632 సర్వే రాళ్ళు రావడం జరిగిందని, ఇందులో 68,632 సర్వే రాళ్ళను నాటడం పూర్తి అయిందని, మరో 51,413 రాళ్లను ఈనెలాఖరు లోపల నాటడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు 35,663 భూహక్కు పత్రాలు జిల్లాకు రాగా ఇందులో 22 వేల భూహక్కు పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 113 రోవర్లు పనిచేస్తున్నాయని, ఇందులో సర్వే రాళ్ల నాటడానికి 56 రోవర్లను ఉపయోగించడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో మూడవ దశ రీసర్వే రెండు గ్రామాలలో కోరిలేషన్ జరుగుతోందని, మిగతా గ్రామాల్లో త్వరలో ప్రారంభం కానుందని వివరించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాలో సర్వే రాళ్ల నాటడం, భూహక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో సాధించిన పురోగతి పైస్పెషల్ చీఫ్ సెక్రటరీ, కార్యదర్శులు ఇన్చార్జి కలెక్టర్‌ను అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో డిఐ గణేష్, డిటి శివకుమార్‌లు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన గాలి కోసం కలిసి నడుద్దాం..: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో స్వచ్ఛమైన గాలిని పెంచడం కోసం ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసికట్టుగా నడుద్దామని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. 'ఇంటర్నేషనల్ డే ఫర్ క్లీన్ ఎయిర్ ఫర్ బ్లూస్కైస్' కార్యక్రమంలో భాగంగా చిత్తూరు నగరపాలక సంస్థ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయం నుండి గాంధీ విగ్రహం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గాలిలో నాణ్యతను పెంచడానికి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ప్రధానంగా నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే కూడళ్లలో వనాలను పెంచడం, వాటర్ ఫౌంటెన్ ఏర్పాటు చేయడం, వీలైనంత ఎక్కువగా మొక్కలు నాటడం ద్వారా గాలిలో కాలుష్యాన్ని తగ్గించి, గాలి నాణ్యతను పెంచడం జరుగుతుందన్నారు. కాలుష్య నియంత్రణ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్, టైర్లు వంటి హానికరం మైన వాటిని మండించరాదన్నారు. కార్యక్రమంలో భాగంగా సిద్ధార్థ నగర్‌లో ప్రజాప్రతినిధులు మొక్కలు నాటి నీరు పోశారు. మేయర్ ఎస్.అముద, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రాజారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ నరేంద్రబాబు, డీఈఈ వెంకట ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఈలు, పీసీబీ అధికారులు, వార్డు కార్యదర్శులు, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

'ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలపండి'

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఓ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతోందని ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలుపవచ్చునని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ అన్నారు. గురువారం ఓటర్ల జాబితా గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్‌లోని డిఆర్ఓ మీటింగ్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు సంబంధించి గతవారం రోజులుగా ఫారం 6, ఫారం, ఫారం8కి సంబంధించి దరఖాస్తులు అందాయని, వీటిపై క్షేత్రస్థాయిలో విచారణ జరుగుతోందని వివరించారు. రాజకీయపార్టీల అభ్యర్థన మేరకు ఎన్నికల కమిషన్ పరిశీలన చేయమని చెప్పిన జాబితాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరుగుతోందని తెలిపారు. ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులతో పాటు ఫిర్యాదులకు కూడా అవకాశం ఉందని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓతో పాటు జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి రాజకీయపార్టీల ప్రతినిధులు హాజరయ్యారు.

టమాటా రైతులను ఆదుకోండి...

రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి

ప్రజాశక్తి- పుంగనూరు: టమాటా ధరలు అమాంతంగా పడిపోయి నేడు 15 కేజీల బాక్స్ రూ.100లోపుగా అమ్ముడు అవుతున్నాయని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారని ప్రభుత్వం సత్వరం ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకష్ణ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ బస్సు యాత్ర సందర్భంగా పుంగనూరు మార్కెట్ యార్డ్‌ను పరిశీలించి రైతుల కష్టనష్టాలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గతనెలలో టమోటా పంటల పూర్తిగా దెబ్బతిని ఉత్పత్తులు పడిపోయిన నేపథ్యంలో ధరలు అమాంతంగా పెరిగితే పలు పార్టీలు, మీడియా సైతం గొంతెత్తి ఆక్రోశం వెలిబుచ్చగా నేడు ధరలు పతనమైనప్పుడు రైతుల గోడు తెలియజేయవలసిన బాధ్యత ఉందన్నారు. సిఎం సత్వరం జోక్యం చేసుకుని ధరల స్థిరీకరణనిధి నుండి నిధులు కేటాయించి ఆదుకోవాలని పేర్కొన్నారు.

పక్కాగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' : కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ నగరపాలక ప్రజారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణ, క్షేత్రస్థాయి సర్వే, క్యాంపుల నిర్వహణ అంశాలపై ఎంహెచ్వో, అర్బన్ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. అర్బన్, ఆరోగ్య కేంద్రాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. క్యాంప్ నిర్వహణ, చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఎంహెచ్వోను ఆదేశించారు. ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, అర్బన్ ఆరోగ్యకేంద్రాల వైద్యులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని వింజం పంచాయతీ ఎస్ఎస్ కొండ జెడ్పీ హైస్కూల్‌ను గురువారం ఎంపీడీవో శ్రీదేవి, ఎంఈఓ ఆంజనేయులు శెట్టి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా నాడు- నేడు పథకం ద్వారా ప్రభుత్వ స్కూల్స్, ప్రైవేటు స్కూల్స్‌కు దీటుగా అభివద్ధి చేశారని, పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని జగనన్న గోరు ముద్ద పథకం ద్వారా అందిస్తున్నారని తెలిపారు. భోజన పథకంలో ఏవైనా లోటుపాట్లు ఉన్నట్లయితే ఎంపీడీవో, ఎంఈఓలకి ఫిర్యాదు చేయాలని, తక్షణమే వారిపై తగుచర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎంఈఓ ఆంజనేయులుశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు రోజూ మెనూ ద్వారా సమగ్ర పౌష్టికాహారం అందిస్తున్నారని, పాఠశాల విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తమ తల్లిదండ్రుల ద్వారా ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రామక్క గోవిందన్, హెడ్మాస్టర్ అశోక్ బాబు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ టి.మురళి పాల్గొన్నారు.

జీతాలివ్వాలంటూ వీసీ ఛాంబర్ ముట్టడి

ప్రజాశక్తి- గుడిపల్లి:

మండలం ద్రావిడ విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది జీతాలు ఇప్పించాలంటూ గురువారం ద్రావిడ విశ్వవిద్యాలయ విసి ఛాంబర్‌ను ముట్టడించారు. గత నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా కక్ష కట్టారంటూ నినాదాలు చేస్తూ తమ జీతాలను వెంటనే చెల్లించాలని శాంతియుతంగా నిరసన తెలిపారు. పెంచిన జీతాలు సరే.. తమకు నాలుగు నెలల నుంచి రావాల్సిన జీతభత్యాలను వెంటనే చెల్లించాలని లేకుంటే తమ కుటుంబాలు రోడ్డున పడుతాయని వారు వాపోయారు. జీతాల కొరకు గత సంవత్సరం నుంచి ధర్నాలు, నిరసనలు చేస్తున్నా జీతాలు పొందలేదని దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీనివాస సేతుపై ప్రెస్ట్ రెస్సింగ్ పనులు పరిశీలన

తిరుపతి టౌన్ : శ్రీనివాస సేతు తుది దశ పనుల్లో భాగంగా జరుగుతున్న ప్రెస్ట్ రెస్సింగ్ పనులను కమిషనర్ హరిత పరిశీలించారు. ఈనెల 15లోపు అన్ని పనులు పూర్తి కావాలని ఆదేశాలు జారీ చేశారు. 18న సిఎం చేతుల మీదుగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రేయింబవళ్లు పనిచేసి తుది దశ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ సంస్థ ప్రతినిధి భాలాజీ వున్నారు. అనంతరం చెన్నారెడ్డి కాలనీ నుంచి టిటిడి అటవీ శాఖ కార్యాలయం మీదుగా హరేరామ హరేకృష్ణ మార్గాన్ని కలుపుతూ ఏర్పాటు చేస్తున్న మాస్టర్‌ప్లాన్ రోడ్డు నిర్మాణ పనులను ఇంజినీరింగ్, టిటిడి అధికారులతో కలిసి పరిశీలించారు. స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మించిన వినాయకసాగర్‌ను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రారంభించారు.

లోపాలు లేని ఓటర్ల జాబితానే లక్ష్యం : కలెక్టర్

తిరుపతి టౌన్ : పారదర్శకమైన లోపాలు లేని ఓటర్ల జాబితా లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కలెక్టర్ కె. వెంకటరమణా రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో ఎస్.ఎస్.ఆర్ -2024 పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎనిమిదవ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శక ఓటర్ల జాబితా తయారు లక్ష్యంగా అందరూ సహకరించాలని, క్లైమ్స్ అందిన వాటికి తొలగింపుల విషయంలో నోటీసులు ఇచ్చి నిర్ధారణ అనంతరం రికార్డు పైల్ చేసి అనంతరం ఇఆర్ఓ తొలగింపులు చేపట్టనున్నారని అన్నారు. ఇంటింటి ఓటర్ల వెరిఫికేషన్ నేటివరకు రిపోర్టు మేరకు జిల్లాలో 28 ఆగస్టు 2023 నాటికి 17,32,448 ఓటర్లు నమోదు కాగా నేటి వరకు ఓటర్ల వెరిఫికేషన్ 99.70% పూర్తయిందని తెలిపారు. సమీక్షలో రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి పులివర్తి సుధ, మానోహరాచారి, బిజెపి నుండి వరప్రసాద్ ఇండియన్ కాంగ్రెస్ నుండి రవి, ఎలక్షన్స్ సూపర్డెంట్ సురేష్, ఏఈఆర్ఓ లు శిరీషా, వెంకటరమణ, ఎన్నికల తహశీల్దార్ సురేష్ , డి.టి లు కిరణ్మయి పాల్గొన్నారు.

సుదర్శనం రాజు కుటుంబానికి ప్రగాఢ సంతాపం

పుత్తూరు టౌన్ : ప్రముఖ వ్యాపారవేత్త, ప్రజారాజ్యం పార్టీ సీనియర్ నాయకులు గుంటమడుగు సుదర్శనం రాజుకు పార్టీలకు అతీతంగా నాయకులు నివాళి అర్పించారు. వడమాలపేట మండలం ఎస్‌బిఆర్ పురం గ్రామానికి చెందిన సుదర్శనం రాజు అనారోగ్యంతో మృతిచెందాడు. డాక్టర్ వర్మరాజు, చంద్రశేఖర్‌రాజు, గోపిరాయల్, గాలి భానుప్రకాష్ నివాళులఉ అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ద్రౌపతిదేవి సమేత ధర్మరాజులు తిరుణాలు వస్తే ఉత్సవానికి ఒక్కరోజు ఖర్చు ఆయనే ఇచ్చేవారని అందరూ గుర్తుచేసుకున్నారు.

శాలివాహనుల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్రవ్యాప్తంగా శాలివాహన సామాజిక వర్గానికి సంబంధించిన ప్రజలు గత టిడిపి హాయంలోనే అభివద్ధి చెందారని, రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుని అధికారంలోకి తీసుకువస్తామని తిరుపతి పార్లమెంటు డివిజన్ శాలివాహన సాధికార సమితి అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సివి నాయుడు నివాసంలో శ్రీకాళహస్తి, సర్వేపల్లి, వెంకటగిరి, రాపూరు నియోజకవర్గాలకు సంబంధించిన శాలివాహన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర శాలివాహన సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న రవి కుమార్, రాపూరు మధు, రాజేష్ పాల్గొన్నారు.

హౌసింగ్ డిఈ సమీక్ష సమావేశం

వెంకటగిరి : తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని హౌసింగ్ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం డి ఈ జహీరుద్దీన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో మూడు మండలాల సిబ్బంది పాల్గొన్నారు. లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మురళి, ఇన్చార్జి ఏ ఈ రాజా, వర్క్ ఇన్స్పెక్టర్లు నాగూరయ్య, అశోక్, పెంచలయ్యలు ఉన్నారు.

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

బ్యానర్లు ఆవిష్కరిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీనివాసులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఇంటెన్సి ఫైడ్ మిషన్ ఇంద్రధనస్సు 5.0 కార్యక్రమంపై వైద్యఆరోగ్యశాఖ సిబ్బందితో ఇంచార్జ్ కలెక్టర్ సమీక్షించారు. ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలను, గర్భిణీలను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయించడమే జాతీయ ఆరోగ్య మిషన్ ఇంద్రధనస్సు ముఖ్య ఉద్దేశమన్నారు. ఆగస్టు 7 నుంచి 12వ తేదీ వరకు మొదటివిడత మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా రొటీన్ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈనెల 11 నుంచి 16 వరకు రెండో విడత, అక్టోబర్ 9 నుంచి 14 వరకు మూడో విడత కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అనంతరం మిషన్ ఇంద్రధనస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, డిఎంహెచ్వో డాక్టర్ ఓ ప్రభావతీదేవి, డిసిహెచ్ఎస్ నాయక్, జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రవిరాజు, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అరుణ, డిపిఎంయు డాక్టర్ హర్షవర్ధన్, ఆర్‌బిఎస్‌కే అధికారి డాక్టర్ సుదర్శన్, ఐసిడిఎస్ పిడి శైలజ తదితర అధికారులు పాల్గొన్నారు.